తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
20 జూలై 2024
పేజీలు : 08



# ఎర్రవాగు కష్టాలు ఇంకెన్నాళ్లు?

- **ప్రతి ఏటా హామీలే తప్ప అమలు లేదు**
- **ఈ ప్రభుత్వంలోనైనా గోస తీరునా**
- **వానోస్తే 11 గ్రామాలకు రాకపోకలు బంద్**





**బెల్లంపల్లి, జులై 19, (జనంసాక్షి) :** ఎర్రవాగు కష్టాలు ఇంకెన్నాళ్లు అని ప్రశ్నిస్తున్నారు బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని చిన్న లంబాడి తండా, పెద్ద లంబాడి తండా, కుర్మగూడెం, మన్నెగూడెం, ఖర్జీ, జంగాల్ పేట, దమ్మిరెడ్డి పేట, కోణంపేట, గొల్లగూడెం, పాటి, భోగంపల్లి గ్రామాల ప్రజలు. నెన్నెల సమీపంలో ఉన్న ఎర్రవాగుకు బ్రిడ్జి నిర్మించాల్సి ఉండగా కేవలం కాజ్ వే నిర్మాణం చేపట్టడంతో ప్రతి వర్షాకాలం కాజ్ వే ప్రమాదకరంగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఎర్రవాగు కాజ్ వే పై వంతెన నిర్మించాలని మండల ప్రజలు దశబ్దాలు కోరుతున్నప్పటికి ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గాని పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తమకు మరణమే శరణ్యమా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రవాగు ఉప్పొంగి ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయి. పదుల సంఖ్యలో ప్రజలు చావు అంచులకు వెళ్లి బతికి బట్ట కట్టారు. ప్రతి ఏడాది ఇలా ప్రమాదాలు షరా మాములే అన్న చందంగా అధికారులు వ్యవహారిస్తుండటంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎర్రవాగు వద్ద ప్రమాదాల నివారణకు పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నప్పటికి అవి కంటి తుడుపు చర్యలు కావడంతో ప్రమాదాలు తప్పడం లేదు. తాజాగా గురువారం రాత్రి కురిసిన వర్షానికి కాజ్ వే పై వేసిన సిమెంట్ బిళ్ళలు కొట్టుకు పోవడంతో గతంలో కంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

**గత ప్రభుత్వ హామీలకే దిక్కు లేదు.**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ప్రజాప్రతినిధులు ఎర్రవాగును సందర్శించి ఎర్రవాగుపై వంతెన నిర్మిస్తామని డిసెంబర్ నెలలో పనులు ప్రారంభిస్తామని చెప్పి నేటికీ రెండేళ్లు గడుస్తున్నా ఇంకా డిసెంబర్ రాకపోవడం గమనార్హం. కనీసం ఈ ప్రభుత్వంలోనైనా ఎర్రవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# పొంచి ఉన్న పెను ప్రమాదం

- **చిన్న వర్షానికే జలమయమైన పాకాల ఏటి వంతెన**
- **ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్న స్థానికులు**

**బయ్యారం,జూలై 19(జనంసాక్షి):** మహబూబాబాద్ – ఇల్లందు ప్రధాన రహదారి మీద ప్రయాణం రోజు రోజుకి అగమ్యగోచారం గా మారుతుంది. చినుకు పడితే చిత్తడైన రహదార్లు... ఆ రహదారి గుండా వందలాది వాహనాల ప్రయత్నం... వెరసి ప్రయాణికులు ప్రాణాలు గాల్లో దీపాలుగా మారుతున్నాయి. మహబూబాబాద్ నుండి ఇల్లందు ప్రధాన రహదారిలోని పాకాలేరు వంతెన శుక్రవారం తేలికపాటి వర్షానికే నీటితో నిండుకొని వచ్చేపోయే వాహనాల ప్రయాణాలకు తీవ్ర ఆటంకంగా మారింది. బ్రిడ్జి పైన వర్షపు నీరు ఉండడంతో భారీ వాహనాలు ప్రయాణం చేసే సమయంలో ద్విచక్ర వాహనదారులు భయానక పరిస్థితి లో వాహనాలను నడపాల్సిన మిగతా 2లో..



# తెగిపోయిన రోడ్డును వెంటనే పునరుద్ధరించాలి

- **ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి**

**చెన్నూర్ ,జూలై 19 (జనం సాక్షి) :** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామాల్లోని ప్రజల ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని కోటపల్లి మండలంలో పలు గ్రామాలను వర్షంలో ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండలం లోని లింగన్నపేట నుండి ఏదుల బంధం గ్రామాల మధ్య రోడ్డు తెగిపోవడంతో గ్రామస్తులకు ప్రయాణ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను ఫోన్ ద్వారా కోరారు. అదేవిధంగా రాజారం గ్రామం వద్ద బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే వెంకటస్వామి ఆదేశించారు. బబ్బెర చె లుక గ్రామంలో జెడ్పీ పాఠశాలలో బోరు కావాలని సిబ్బంది కోరడంతో తక్షణమే స్పందించి బోర్ వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరి ప్రవావం పెరిగింది

- **ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి...**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.**



**ములుగు ప్రతినిధి, జులై 19(జనంసాక్షి) :** గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సూచించారు. శుక్రవారం ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్ట మరమ్మతు పనులను, దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 65 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, వచ్చే మూడు రోజులు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన దృష్ట్యా మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఐదు మండలాల్లో 80 ముంపు ప్రాంతాలను గుర్తించామని చెరువులు వాగుల దగ్గర ఉన్నటువంటి సుమారుగా 1000 నుండి 2000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. వరద ముంపుకు గురవుతున్న వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాలలో 135 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో లక్నవరం నుండి రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగా ఎన్డీ ఆర్ఎఫ్ టీం తో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. గోదావరి పరిహార ప్రాంతాలలోని గ్రామాలకు గోదావరి జలాలతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన పరిజ్ఞానంతో కరకట్ట నిర్మాణంలో చేపట్టడం జరుగుతుందని, ప్రస్తుత సమయంలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృష్ట్యా ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత పక్షం రోజుల క్రితమే మంత్రి సీతక్క తో కలిసి కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, దానికి సంబంధించిన పనులు ప్రారంభించడానికి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారని, నూతన పరిజ్ఞానంతో నిర్మించే ఈ పనులు శాస్త్రంగా ఉండబోతున్నాయని అన్నారు. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో కరకట్ట కొట్టుకపోకుండా నూతన నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని, రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ మిగతా 2లో..

# ప్రజాపాలన సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్
- ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..



**ములుగు ప్రతినిధి, జులై 19(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవా కేంద్ర ద్వారా డేటా సవరణ( కరెక్షన్ ) చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శుక్రవారం గోవిందరావు పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసి, ప్రజా పాలన దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 10026 దరఖాస్తులను గ్రామపంచాయితీల వారీగా డేటా తయారు చేసి గ్రామ పంచాయితిలలో ముందస్తు సమాచారం తెలిపి సంబంధిత గ్రామాల్లో ఒక రోజు సేవ కేంద్రం ఏర్పాటు లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి సాజిదా బేగం, సీనియర్ అసిస్టెంట్ దుర్గేష్, జూనియర్ అసిస్టెంట్ ఇక్బాల్, ఆపరేటర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సదరం షెడ్యూల్‌లపై ఆహ్వానం

**ములుగు,జూలై19(జనం సాక్షి):** ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ఆసుపత్రి ములుగులో డా.పి.జగదీశ్వర్, డిసిహెచ్ఎస్ అధ్యక్షతన సదరం క్యాంపుల షెడ్యూల్ కై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ములుగు జిల్లా వైద్యాధికారి డా.ఏ.అప్పయ్య, డిపిఎం ఏ.సతీష్,ఎడిఎం కె.సుజాత మరియు జె.పద్మ, డిఆర్డిఓ అడ్మిన్ అసిస్టెంట్ పాల్గొన్నారు.దివ్యాంగుల సదరం క్యాంపుల నిర్వహించడానికి మూడు నెలల షెడ్యూలు విడుదల చేశారు.సదరం క్యాంపుల షెడ్యూల్ తేదీలు మరియు విభాగాలు క్రింది విధంగా ఉన్నవి.ములుగు జిల్లాలోని కొత్తగా సదరం ధ్రువీకరణ పత్రం పొందాలనుకున్నవారు మరియు గడువు ముగిసిన సదరం ధ్రువీకరణ పత్రం పునరుద్దించు కోవాలనుకునేవారు వారి యొక్క ఆధార్ కార్డు తీసుకుని దగ్గర్లోని మీ సేవ కేంద్రంకి వెళ్లి రూ.35/- చెల్లించి దివ్యాంగుల స్లాట్ బుకింగ్ చేసుకుని మీ సేవ వారు ఇచ్చిన రసీదు మరియు సంబంధిత వైద్య పరీక్షల రిపోర్టులు తీసుకొని సదరం క్యాంపు హాజరు కావాలని, తెలిపిన రోజున ఉదయం 10.00 గంటలకు జిల్లా ఆసుపత్రి ములుగుకు రాగలరు.వైద్య నిపుణుల ద్వారా అంతిమ పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుంది.

## నిషేధిత గుట్కా పట్టివేత

**నెరడిగొండ జూలై19 (జనంసాక్షి) :** మండలంలో 15వేల 415రూపాయల విలువ చేసే నిషేధిత గుట్కాను పోలీసులు పట్టుకున్నట్లు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం రోజున మండలంలోని వాంకిడి గ్రామ బస్ స్టాప్ దగ్గర హోండా యాక్టివా స్కూటీ పై వినోద్ కుక్రేజా(44) మహారాష్ట్ర జలగావ్ జిల్లాకు చెందిన వారని,ప్రస్తుతం నిర్మల్ లో ఉంటూ అతను రూ.15 వేల410 రూపాయల విలువ గల నిషేధిత గుట్కాను నెరడిగొండకు అమ్మడానికి తీసుకొని రాగ విశ్వసనీయత సమాచారం ప్రకారం వాంకిడి బస్టాప్ దగ్గర పట్టుకొని నిషేధిత గుట్కాను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోండి

- జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే



**వరంగల్ ఎంజీఎం జూలై 19 (జనంసాక్షి) :** వర్షాకాలం దృష్ట్యా అత్యవసర సమయంలో సహాయ నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ :18004251980, వాట్స్ ఆప్ నెంబర్: 7997100300 మొబైల్ నెంబర్ 9701999645 లను సంప్రదించాలని జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే ప్రజలను కోరారు. శుక్రవారం ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఇప్పటి వరకు స్వీకరించిన ఫిర్యాదులు, పరిష్కరణ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో నగర ప్రజలు ప్రధానం గా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షానికి, వరదకు సంబంధించిన సమస్యలను మాన్సూన్ కంట్రోల్ రూమ్ కు ఫోన్ ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు, డి ఆర్ ఎఫ్, సహాయక ప్రత్యేక బృందాలు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటారని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట బల్దియా సెక్రెటరీ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వాజేడు మండలంలో అదనపు కలెక్టర్ పర్యటన



**వాజేడు, జూలై 19 (జనంసాక్షి) :** వాజేడు మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ శుక్రవారం పర్యటించారు. వరద ఉధృతి వల్ల ముంపుకు లేదా ప్రభావితమయ్యే టేకులగూడెం, గుమ్మడి దొడ్డి, వాజేడు నాగారం, పూసురు,బొమ్మన్నపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు అప్రమత్తంగా వరదలను ఎదుర్కొనుటకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.వరదల నేపథ్యంలో శానిటేషన్, అత్యవసర వైద్య సేవలు, రీహాబిలిటేషన్ సెంటర్లు నిర్వహణ, రెస్క్యూ కిట్స్ లభ్యత, ఫ్యాగింగ్, దోమల నివారణ చర్యలు, మలేరియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ విజయ, ఎంపిఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ప్రవావం పెరిగింది

బృందాలను అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది జలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శుల ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రా లకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సి ఎస్ ఓ రాంపతి, ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, కాంట్రాక్టర్, తహసిల్దార్ జగదీష్, ఎంపిడిఓ రాజ్య లక్ష్మి, ఎంపిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న పెను ప్రమాదం

దుస్థితి ఏర్పడింది. ఏటా వర్షాకాలం వంతెనపై వర్షపు నీరు నిల్వ ఉండడం... స్థానికులే స్వయంగా నీరుని ఏటిలోకి పోయేలా చేయడం జరుతుంది.మహబూబాబాద్ -ఇల్లందు ప్రధాన రహదారి నేషనల్ హైవే జాబితాలో ఉండడంతో ఆర్ అండ్ బీ శాఖ వారు కూడా స్పష్టమైన దృష్టి సారించలేకపోతున్నారు.ఇలాగే వదిలేస్తే వంతెన పై నీరు నిల్వ కారణంగా బ్రిడ్జి కూడా పగుళ్ళు ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. దాదాపు 50 ఏళ్ల పై బడిన వంతెన ను సరైన సమయంలో మరమ్మత్తులు చేసి నీటి నిలవ్వకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తు లో పెను ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని ఇప్పటికైనా అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**
- **భూపాలపల్లిలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ..**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రైతుల రుణమాఫీ సందర్భాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద సంఖ్యలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, ఎడ్ల బండి, ట్రాక్టర్ లను స్వయంగా కొద్దిసేపు నడుపుకుంటూ ప్రారంభించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, అక్కడ కాంగ్రెస్ నేతలు ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రుణమాఫీ జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయల లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. రైతులకు రైతు రుణమాఫీలో ఇబ్బందులు ఎదురవకుండా గ్రీవెన్స్ పోర్టల్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారనిరైతును రాజును చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఒకే సారి రెండు లక్షలు రుణమాఫీ చేయలేదని, 2022 మే 6న వరంగల్ లో రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు రుణమాఫీ ఒక పండగ లాంటిదని, రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని, మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దని విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం గ్రామస్తులు సొంత ఖర్చులతో వంతెన నిర్మాణం



**నూగూర్ వెంకటాపురం జూలై 19(జనం సాక్షి):** వెంకటాపురం మండలంలోని ఆలుబాక పంచాయతీ పరిధిలో గల ముత్తారం గ్రామానికి రోడ్లు వంతెనలు లేక అవస్థలు పడుతున్న ముత్తారం గ్రామస్తులు . ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా ముత్తారం గ్రామ పరిస్థితి ఇంతే అని గ్రామ ప్రజలు మాట్లాడుతూ మేము ఈ ఊరిలో గత 50 సంవత్సరాల నుండి 114 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాము. మాకు ఇంతవరకు రోడ్డు మార్గం లేదు వర్షాకాలం వచ్చిందంటే గర్భిణీలను. అనారోగ్యంతో ఉన్న వాళ్లను ప్రధాన రహదారికి వెళ్లాలంటే ఐదు కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలిఅని తెలిపారు.వాగులు దాటుకొని వెళ్లడానికి అనేక అవస్థలు పడుతున్నామని అన్నారు. అయినా మా గ్రామాన్ని ఎవరు పట్టించుకోవడం లేదు. అందుకని ఆ గ్రామంలో గ్రామ పెద్దల నిర్ణయంతో తాత్కాలిక వంతన నిర్మాణం కొరకు ప్రతి గడపకు 5000 రూపాయలు సేకరించి, మా వంతెన నిర్మాణాన్ని మేమే నిర్మించుకుంటున్నామని తెలిపారు.ఇకనైనా మా ఆవేదనను అర్థం చేసుకొని మా గ్రామానికి ఐటిడిఏ సహకరిస్తారని ఎన్నో సార్లు దరఖాస్తు పెట్టిన చూసిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు.అధికారులు గాని, ఏరాజకీయ పార్టీ కూడా మాగ్రామాన్ని పట్టించుకోలేదని, ఇకనైనా మా పరిస్థితి అర్థం చేసుకొని మాగ్రానికి వంతెన ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామస్తులు. పాల్గొన్నారు

## మంత్రికి ధన్యవాదాలు తెలిపిన నల్లభారతి..

వరంగల్ ప్రతినిధి :జూలై 19 ( జనం సాక్షి) : అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లుగా పనిచేస్తున్న సిబ్బందికి పదవి విరమణ తర్వాత టీచర్ కి రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించిన మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి ప్రతినిధి బృందంతో హైదరాబాదులోని ప్రజాదర్బార్ లో మంత్రి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ సందర్భంగా నల్ల భారతిమాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి, వాలంటరీ రిటైర్మెంట్ కోరుతున్న వారికి కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప జేయాలని, రిటైర్డ్ అయిన అంగన్వాడి టీచర్లు ఆయాల స్థానంలో అర్హులైన ఆయా లకు ప్రమోషన్ ఇవ్వాలని, స్థానికత లేని అంగన్వాడీ టీచర్లకు బదిలీలు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు.

## అర్చక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం హామీ

- **అర్చకుల బతిలీలను రద్దు చేస్తున్నామని స్పష్టీకరణ**



**పాలకుర్తి, జులై 19 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ అన్నారు. శుక్రవారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి ని అర్చక ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాన్ని, శేష వస్త్రాలను అందించి, శాలువాతో సత్కరించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం డివిఆర్ శర్మ మాట్లాడుతూ దేవాలయ వ్యవస్థకు పునాదులు అర్చకులేనని, అర్చకుల బదిలీలను రద్దు చేస్తున్నామని సీఎం తెలిపారని వివరించారు. తెలంగాణలో ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులను బదిలీ చేయరాదని విన్నవించుకున్నామని తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖలో ఐదు సంవత్సరాలకు పైబడి పనిచేస్తున్న అర్చక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరామన్నారు. ఒకే శాఖ ఒకే విధానంలో అర్చక ఉద్యోగులకు ఏ ఏ ఎఫ్ ద్వారా వేతనాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించుకున్నామని తెలిపారు. దేవాదాయ శాఖలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి పెడతామని భరోసా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ జనరల్ సెక్రటరీ ఆనంద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

- **డిఎస్పీ రామ్మోహన్‌రెడ్డి**



**మహదేవపూర్ జూలై 19 (జనం సాక్షి) :** మహదేవపూర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు డిఎస్పీ రామ్మోహన్‌రెడ్డితోపాటు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన చట్టాలు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యాసన్నంగా మారి వారి భవిష్యత్తులను నాశనం చేస్తుందని విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు గుట్కాలు యువత అలవాటు చేసుకుని ఆరోగ్యం పాడు చేసుకోవద్దని కాటారం డిఎస్పీ రామోహన్ రేడ్డి అన్నారు. విద్యార్థులు మంచి ఆలోచనతో చదివి ఉన్నత శిఖరాలను ఆరోదించాలని కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యం గా ఉంటే దేశం అభివృద్ధి ప్రయాణిస్తుందని విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదర భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే పవన్ కుమార్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

- **బాధితులకు అండగా నిలవాలి..**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలని, బాధితులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అధికారులు సత్వరమే స్పందించాలని ఆదేశించారు. అట్రాసిటి కేసుల్లో ప్రభుత్వ యంత్రాంగం బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్ట ప్రకారం వెంటనే కేసులను నమోదు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు కేసులు నమోదు. చేసి బాధితులకు అండగా ఉండాలని, అలాంటి వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం అందించడంతో పాటు వారికి పరిహారం అందించడం, దాడులకు పాల్పడిన వ్యక్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, డీఎస్పీలు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అంబాల చంద్రమౌళి, రాసపల్లి భద్రయ్య, బోడ రాజు, గుగులోతు సంతోష్ నాయక్, భీముని సారయ్య, సూర్యదేవర వనిత, కనకాల రజిత, కె.శ్యాంప్రసాద్, అమృత వర్షిణి అక్షర స్వచ్ఛంద సేవా సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

# సేవకు అవార్డు అందుకున్న వాస్విక్ ఫౌండేషన్

## ఆనందంగా ఉన్నదన్న వా స్విక్ ఫౌండేషన్ సభ్యులు




**బచ్చన్నపేట జూలై 19 ( జనం సాక్షి)** తెలంగాణలోని జనగాం జిల్లా బచ్చన్నపేట మండలంకు చెందిన వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజా పతి, వైస్ ఛైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి మరియు ఉప్పలాంచి హేమ ంత్ కు వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీకి చెందిన లినేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్‌లి అత్యంత ప్రతిష్టాత్మకమైన లిఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియాలి అవార్డ్స్ శుక్రవారం డిల్లీ లోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా అందించారు. అనంతరం ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని తెలిపారు.అనంతరం వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు వరించడం ఆనందంగా ఉందని దీనితో సమాజంపట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ బాధ్యతగల ఈ దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితంలో పదిశాతం సమయాన్ని కేటాయించి. పది సంపదని సమాజ శ్రేయస్సుకై వెచ్చించాలని పిలుపునిచ్చారు.

# జేఎన్ఎస్ స్టేడియాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**వరంగల్ ఈస్ట్, జూలై 19 (జనం సాక్షి)** హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె స్టేడియంలోని వసత ులను డీవైఎస్ఓ గుగులోత్ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. అక్కడ శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో ముచ్చటించారు. అలాగే రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ హాస్టల్ గదులను పరిశీలించి అక్కడ మౌలిక వసతుల గురించి హాస్టల్ విద్యార్థులతో మాట్లాడారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న రెజ్లింగ్ ఇండోర్ స్టేడియం, కబడ్డీ ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాలమైన అవుట్ డోర్ స్టేడియాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు గార్డెనింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్ లో ఉండే బాల, బాలికల కోసం నూతన వసతి గృహం ఏర్పాటుకు ప్రపోజల్ పంపించాలన్నారు. అఖిలా నందన్ కు సన్మానం బెంగళూరులో ఇటీవల జరిగిన ప్యారా జూనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి 400 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం సాధించిన జేఎన్ఎస్ క్రీడాకారుడు అఖిలానందన్ ను అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, డీ వైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి ఘనంగా సన్మానించారు. అలాగే హనుమకొండ డీఎ స్ఏ కోచ్ శ్రీమాన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఏ కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు

# కార్యకర్తకు అండగా..జంగిటి విద్యానాథ్



**బచ్చన్నపేట జూలై 19 ( జనం సాక్షి)**బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపురం గ్రామంలో గురువారం అనా రోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిమ్మ రా జిరెడ్డి (46) భౌతిక కాయానికి నివాళులర్పించి ఆర్థిక సాయం 5000 రూపాయలు ఆర్థిక సహా యం అందించిన కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల సీనియర్ నాయకులు జంగిటి విద్య నాథ్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి . మాజీ ఎంపీపీ అరగొండ పరుశరాములు . సీనియర్ నాయకులు నిమ్మ సంజీవరెడ్డి . నిమ్మ బాల్రెడ్డి . మాజీ అధ్యక్షులు నిమ్మ శ్రవణ్ కుమార్ రెడ్డి. శిర్ర కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల నియామకాన్ని చేపట్టాలి పిఆర్టియు



**పాలకుర్తి, జులై 19 (జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో ఉపాధ్యాయులే పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టాల్సి వస్తుందని, పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరుతూ త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొల్ల మహిపాల్ రెడ్డి, నూకల ఎల్లారెడ్డిలు అన్నారు. పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పాలకుర్తి, బొమ్మెర, గూడూరు, వల్మీడీ, విసునూరు, తొర్రూరు పాఠశాలల్లో సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులతో పాటు యాజమాన్యాల, గురుకుల సొసైటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు ఇప్పించిన ఘనత పిఆర్టియు టి యస్ సంఘానికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించే విధంగా నూతన హెల్త్ స్కీంను త్వరలో సీఎం ద్వారా ఉత్తర్వులు ఇప్పిస్తామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు బదిలీలకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బైకాని వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రవీణ, సూరప్రకాష్, ఇమామ్ అలీ, రాజేంద్రప్రసాద్, ఏకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**నెరడిగొండ జులై19(జనంసాక్షి)**మండల కేంద్రంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. అదేవిధంగా బోథ్ మండలానికి చెందిన ఇద్దరికి రూ. 33,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కేసీఆర్ మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం ఆనందంగా ఉందన్నారు.రేవంత్ రెడ్డి అధికారం కోసం అబద్ధాలు ఆడి సీఎం అయ్యారని,ఇప్పుడు తులం బంగారం తావెక్కడ అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మండల రెవెన్యూ అధికారి సంతోష్ రెడ్డి నాయకులు నానక్ సింగ్ కృష్ణ రెడ్డి రవీందర్ రెడ్డి పాండురంగ్ ప్రతాప్ తిత్రే మెర్సింగ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

**నెరడిగొండజులై19(జనంసాక్షి)**ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు బీమా పథకం పై అవగాహన కలిగి ఉండాలని సంబందిత కౌన్సిలర్ డి ఆరవింద్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని వాగ్దారి గ్రామంలో ప్రధాన మంత్రి సురక్ష భీమా,పీఎం జీవన జ్యోతి అటల్ పెన్షన్ యోజన పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కేవలం ఒక పొదుపు ఖాతా ద్వారా పొందగలరని,రూ.20 తో 2లక్షల. ప్రమాద భీమా,రూ 436తో 2లక్షల జీవిత భీమా పొందగలరని తెలిపారు.కొన్ని సిఎసి సెంటర్ లో డబ్బులు విత్ డ్రా చేసుకున్నప్పుడు స్లిప్ లు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు అందుచేత ప్రజలు జాగ్రత్తలు పాటించాలనిన్అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని వాగ్దారి గ్రామంలో ఆర్థిక సైబర్ నేరగాళ్లకు మోసపోకుడదని ఆ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షర కేంద్రం వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కౌన్సిలర్ డి అరవింద్ గౌడ్ నవీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, జూ లై19,జనంసాక్షి,,** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మె జారిటీ స్థానాలు గెలి చేందుకు గ్రామ స్థా యిలో పార్టీని బలో పేతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు అంజి కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ , ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రభరి అల్జాపూర్ శ్రీనివాస్ లు హాజరై మాట్లాడుతూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పై ప్రజల్లో నమ్మకం స్థానాల్లో పోటీ చేస్తుందని మెజార్టీ స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ప్రజల్లో స్థానిక సమస్యలపై ప్రజల పక్షాన పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యగారు భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసీమ రాజు, పడిపెల్లి ,గంగాధర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్డ,గంగారెడ్డి ,రవి పాండే, హరినాయక్ ,జడ్పిటిసి రమణారెడ్డి ,రమేష్ ,ఎంపీపీలు రామారావు, రమేష్ ,జిల్లా పాదాధికారులు మరియు అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

**ఖానాపూర్ రూరల్ 19 జులై (జనం సాక్షి):** ఖానాపూర్ మండలంలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి నూతన ఆలయ కమిటీ ని శుక్రవారం నల్ల పోచమ్మ గుడి ఆవరణలో ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గా ఖానాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కావలి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కల్వకుంట్ల నారాయణ,ప్రధానకార్యదర్శి గా బక్క శెట్టి లక్ష్మణ్,కోశాధికారిగా సిరిపురం నాగరాజు,ఉపాధ్యక్షులు గా ఇస్తరి రాములు,బి సి రాజన్న,జాయింట్ సెక్రటరీ గా రచమల్ల రాజశేఖర్,ప్రచారకార్యదర్శి గా గంటసాల గంగాధర్,కార్యవర్గ సభ్యులు జక్కుల నాగరాజు,కడుకుంట్ల రవి,రాజేశ్వర్, తిరుపతి, ముఖ్య సలహదారులుగా నర్సింలు,బాపన్న,నర్సయ్య,రాజేశ్వం్,ఎన్నికయ్యారు.

# పనిచేస్తున్న షాపులోనే చోరీ చేసిన ఘరానా దొంగ అరెస్టు

**భారీగా బంగారం స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన సిపి అంబర్ కిషోర్ జా**



**వరంగల్ బ్యూరో, జూలై 19 (జనం సాక్షి)** బంగారం కరిగించే షాపులో నమ్మకం అనే ముసుగులో పనిచేస్తూ అదును చూసి భారీ మొత్తంలో బంగారాన్ని చోరీ చేసిన ఘరానా దొంగను సిసిఎస్ మరియు మట్వాడా పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. పోలీసులకు పట్టుబడిన ఈ దొంగ నుండి పోలీసులు సుమారు 52 లక్షల విలువగల 700 గ్రాముల బంగారు బిస్కెట్లతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘరానా దొంగ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ మహరాష్ట్ర సాంగ్లీ జిల్లా, సాల్సింగే తాలూకా, భాగ్యనగర్ ప్రాంతానికి చెందిన 30 సంవత్సరాల సురేష్ లక్ష్మన్‌బాద్ ఒంటరిగా జీవిస్తూ బంగారం వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. ఈ వ్యాపారం ద్వారా వచ్చే అదాయంతో నిందితుడు త్రాగుడు, సట్టా,మట్కా లాంటి జూదాలను బానిస మారి అప్పుల పాల్కొయి కొద్ది రోజులు ఉపాధి కొసం ప్రయత్నించగా ఉపాధి దోరకపోవడంతో స్వంతం పిజ్జా వ్యాపారాన్ని కొద్ది రోజులు నిర్వహించి జల్సాల కారణంగా నిందితుడు మరోమారు ఈ వ్యాపారంలో నష్టపోయాడు. తాను చేసిన అప్పుల తీర్చాలంటే ఎద్కెనా బంగారం దుకాణంలో కొద్ది రోజులు నమ్మకంగా పనిచేసి అదును చూసి షాపులోని పెద్ద మొత్తంలో చోరీ చేసి దానిని అమ్మగా వచ్చే డబ్బుతో అప్పులు తీర్చి జల్సాలు చేయాలని నిందితుడు నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా తనకు పరిచయస్తుడి ద్వారా వరంగల్ నగరంలోని విశ్వకర్మ వీధిలో బంగారం కరిగించే బట్టి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సంజయ్ వద్ద నిందితుడు గత మే నెల 24తేదిన పనిలో చేరాడు. కొద్ది రోజులు నిందితుడు ఎంతో నమ్మకంతో పనిచేస్తూ దుకాణం యజమాని పూర్తి నమ్మకస్తుడిగా మారడంతో బట్టి దుకాణం యజమాని సంజయ్‌కి నిందితుడిపై నమ్మకం వుంచి షాపు సంబంధించిన తాళాలు అందజేసి బయటి వేళ్ళేవాడు.ఈ క్రమంలో నిందితుడు పనిచేస్తున్న దుకాణంలో కరిగించేందుకు పెద్ద మొత్తంలో బంగారం షాపులోకి రావడంతో నిందితుడు షాపులో వున్న బంగారాన్ని చోరీ చేసేందుకు సిద్దపడ్డాడు. నిందితుడు అదును చూసి గత నెల జూన్ 14 వ తేదిన షాపు యజమాని సంజయ్ పనిపై బయటకి వెళ్ళడంతో నిందితుడు షాపులోని సిసి కెమెరాలను అపివేసి దుకాణంలో వున్న ఎనిమిది వందల గ్రామాల బంగారాన్ని చోరీ చేసిన అక్కడి నుండి పారిపోయినాడు.జరిగిన దొంగతనంపై షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి అధ్వర్యంలో సిసిఎస్, మట్వాడా ఇన్స్‌స్పెక్టర్లతో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పోలీసుల వద్ద వున్న టెక్నాలజీ వినియోగించుకోని పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా కొనసాగించారు. ఈ నిఘాలో భాగంగా నిందితుడు చోరీ సోత్తును అమ్మేందుకు నిన్నటి రోజు అనగా జుల్కె 18వ తేదిన సికింద్రబాద్ నుండి విజయవాడకు రైలులో ప్రయాణిస్తున్నట్లుగా నమ్మకమైన సమచారం పోలీసులకు రావడంతో నిన్నటి రోజు సాయంత్రం 6.30 గంటలకు వరంగల్ రైల్వే స్టేషనలో నిఘా పెట్టిన పోలీసులకు నిందితుడు ఫ్లాట్‌ఫారంపై మంచినీటి బాటిల్ కోనుగోలు చేస్తూండగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తనీఖీ చేయగా చోరీ సోత్తును గుర్తించిన పోలీసులు నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి విచారించగా. చోరీ అనంతరం నిందితుడు తన స్వగ్రామానికి వెళ్ళి మూడు రోజుల అనంతరం తన వద్ద వున్న ముద్ద బంగారాన్ని అమ్మేందుకు కష్టమవుతుందని పూణేలోని నస్రాపూర్‌లో బంగారాన్ని కరిగించే బట్టి వ్యాపారం నిర్వహిస్తున్న తన మిత్రుడ్కెన సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటు వద్ద చోరీ సోత్తు బంగారాన్ని కరిగించి వంద గ్రాముల చొప్పున ఎనిమిది బిస్కెట్లుగా మార్చి అందులో వంద గ్రాముల బంగారాన్ని సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటుకి అమ్మినాడు.మిగిలిన 700 గ్రాముల బంగారాన్ని నిందితుడు నాగ్‌పూర్, అమరావతి, ముంబాయి,పూణే, హైదరాబాద్ ప్రాంతాల్లో అమ్మేందుకు యత్నించగా బంగారం అమ్ముడు పోక పోవడంతో నిందితుడు బంగారాన్ని విజయవాడలో అమ్మేందుకు రైలులో ప్రయాణిస్తున్న సమయంలో పోలీసులకు చిక్కాడు. అలాగే నిందితుడు తమ స్నేహితుడికి అమ్మిన వంద గ్రాముల బంగారాన్ని త్వరలోనే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ మీడియా వెల్లడించారు నిందితుడిని సకాలంలో పట్టుకోని భారీ మొత్తంలో బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్‌రాజు, వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, సిసిఎస్,మాట్వాడా ఇన్స్‌స్పెక్టర్లు అబ్బయ్య,గొపి, ఏఏఓ సల్మాన్‌పాషా,మట్వాడా క్రైమ్ ఎస్.ఐ విఠల్, ఏ.ఎస్.ఐ శివకుమార్,హెడ్‌కానిస్టేబుళ్ళు నజీం పాషా, ఆహ్మద్, జంపయ్య,కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది ప్రవీణ్, నగేష్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా బూర్ల విష్ణు



**స్టేషన్ ఘన్పూర్ , జులై 19 , (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ స్టేషన్ ఘణపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా బూర్ల విష్ణు ని నియామకం చేయ డం జరిగిందని బీజేపీ ఘన్ పూర్ మండల అధ్యక్షుడు సట్ల వెంకట రమణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధానకార్యదర్శిగా బూర్ల విష్ణు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా బూర్ల విష్ణు మాట్లాడుతూ పదవి భాధ్యతలను తూచా తప్పకుండా ప్రతి కార్యకర్తలతో నిబద్ధత తో కలుపుకొని పనిచేస్తానని అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరిం చినటువంటి రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల శాఖ, గ్రామ శాఖ, నాయకులకు,కార్యకర్తలకు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**నెక్కొండ ,జూలై 19 ,(జనం సాక్షి):** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మారుమూల గ్రామాలలో ఆకస్మిక విస్తృతంగా పర్యటించారు, మండలంలోని బొల్లి కొండ , నెక్కొండ లోని ప్రాథమిక వైద్యశాల అలాగే అప్పారావుపేట పాఠశాల అంగన్వాడి సెంటర్ గ్రామాల్లోని అంగన్వాడి సెంటర్లు తనిఖీ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పాఠశాలలకు అంగన్వాడి సెంటర్లకు మౌలిక వసతులు కల్పించాలని ఎలాంటి లోపల లేకుండా పోస్టిక్ ఆహారం ఎదిగే పిల్లలకు అందించాలని సూచించారు. తోపనపల్లి రైతు వేదికలో మహిళా సంఘాల సమావేశంకి ఆకస్మికంగా హాజరై వారి పొదుపుల పనితీరును పరిశీలించారు. ఆర్థికంగా మహిళలు ఎంతో ఎత్తుకు ఎదగాలని దీంతో పాటు చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధుల నివారణకు ప్రతి కుటుంబంలో మహిళే కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. పలు గ్రామాల్లో పాఠశాలలో అంగన్వాడి సెంటర్ల లో సిబ్బంది పనితీరుపై ఒక కింత అసహనాన్ని వ్యక్తం చేశారు.. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల్లో ఉచిత కరెంటు గ్యాస్ తదితర లు రానివారు మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్నా గ్రామంలో ఆధారకాస్తుల సెంటర్ ను పరిశీలించారు పలు సూచన చేశారు.కలెక్టర్ వెంటా తాసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో వీరేష్, రెవెన్యూ ఇన్స్టెక్టర్ హంస నరేందర్, అయాగ్రామాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి క్షీరాబి షేకం



**నూగూర్ వెంకటాపురం జూలై 19(జనం సాక్షి ):-**వెంక టాపురం మండలంలోని ఆలు బాకా రైతు వేదికలో బోదాపురం ఆలుబాక రైతుల ఆధ్వ ర్యంలో పాలా భిషేకం చేశారు. ఈ సం దర్భంగా రైతులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని రైతులకు సకాలంలో రుణమాఫీ చేసి మా కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్న నిజమైన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీమిడి లక్ష్మణరావు, సుంకర నాగబాబు,కంతి. చందర్రావు. పోడెం సత్యనారాయణ, నవజీవన్,పోలిన నవీన్ కు మార్,తాటి రాంబాబు,మజ్జ. వెంకటేశు. తదితరులుపాల్గొన్నారు.

## మానవ మనగడకు మొక్కలే ప్రాణాదారం

**చిట్యాల జులై 20 (జనంసాక్షి)** మానవ మనుగడకు మొక్కలే ప్రాణాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ చేయాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అంతకుముందు మండల కేంద్రం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులకువివరించారు. రానున్న తరానికి ఆక్సిజన్ కొరత లేకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రావణ్ కుమార్, ఎంపీడీవో జయశ్రీ, పంచాయతీ సెక్రటరీ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు రఘుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో ప్రతి రైతు కుటుంబం పండుగలా వేడుకలు

**పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి**



**వరంగల్ ప్రతినిధి: జూలై 19 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు అభయాస్తమిస్తూ రైతు రుణమాఫీ చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండుగలా వేడుకలు నిర్వహిస్తూ సంతోషంగా ఉన్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కొనిఆడారు.శుక్రవారం వరంగల్ జిల్లా సంగెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ హామీని నెరవేర్చేందుకు గురువారం ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలినీ సంగెం మండలం వంజారపల్లి గ్రామం నుండి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బైక్ నడుపుతూ ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య తో కలిసి అక్కడినుండి బైక్ ర్యాలీ ప్రారంభించారు 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ గారు రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నేడు నిలబెట్టుకుని రైతు ప్రభుత్వంగా నిరూపించుకుందని అన్నారు.గురువారం లక్ష రూపాయల వరకు రైతు రుణాలకు 7కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ప్రతిరైతుకు రుణవిముక్తి కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ఈనెలాఖరులోపు రూ.1.5లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేసి ఆగస్టు లోగా రూ.2లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేసి ఏకకాలంలో రైతు రుణాలు 2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంగా నిలిచిపోతుందని అన్నారు.మాట ఇస్తే తప్పని కుటుంబం గాంధీ కుటుంబం తల్లి సోనియమ్మ రాహుల్ గాంధీ కార్గి నాయకత్వంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సక్షేమంధ్యేయంగా పనిచేస్తుందని చేయాలని లేకుంటే అసెంబ్లీ ముందు ఉన్న గాంధీ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఏడు నెలల్లో మన ప్రభుత్వం సంక్షేమానికి రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందని రైతు రుణమాఫీతో మరో 31 వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలు అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలు ప్రజా రంజక పాలన అందించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండలం కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు రవీందర్

### వావిలాల ఉన్నత పాఠశాలకు ఆట వస్తువుల బహుకరణ



**పాలకుర్తి, జూలై 19 (జనంసాక్షి)** విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి తమ ప్రతిభను కనబరుచుకోవాలని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సూచించారు. శుక్రవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలకు సుమారు 10000 విలువచేసే ఆట వస్తువులను బహుకరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు కనుమరుగు కాకూడదనే సదుద్దేశంతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పాఠశాలలకు క్రీడా వస్తువులను అందజేస్తు న్నామని తెలిపారు. పాఠశాలలోని 130 మంది విద్యార్థిని విద్యార్థులకు 25 వేల విలువ చేసే చేతి రైటింగ్ ప్యాడ్స్, నోట్ బుక్స్, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలను అందించామని తెలిపారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

## మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు



**పాలకుర్తి, జూలై 19 (జనంసాక్షి )**పాలకుర్తి మండల కేంద్రంలోని బమ్మెర గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య (52) (దయన్న దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షులు) ఇటీవల అకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు, అదేవిధంగా టీఎస్ కే తండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలు నాయక్ తల్లి ధరవత్ మంగమ్మ (75) అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు,వారి వెంట మాచర్ల ఎల్లయ్య, రంగినేని సత్యనారాయణ, ఎన్నకూస యాకయ్య,రావుల సత్యనారాయణ,డిండిగాల వెంకన్న,మడికంట్ల స్వామీ, గుమ్మడి మధు, బీరెల్లి నరసయ్య, బొంకూరి శివరాత్రి వెంకటేష్ ,వాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# విద్యుత్ ఘూతంతో పాడి గేదె మృతి

**చిట్యాల జూలై 20 (జనంసాక్షి)** విద్యుత్ ఘూతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని జడల్ పేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పోగు భద్రయ్య పాడి గేద రోజువారిగా సమీపంలోని చేనులో మేత మేస్తుండగా కరెంట్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మరణించింది. ఎద్దు విలువ రూ 55 వేలు ఉంటుందని, తాను నిరుపేద కుటుంబానికి చెందినతనని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ బ్యూరో, జూలై 19 (జనం సాక్షి)** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.శుక్రవారం కాజీపేట దర్గాలోని బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బస్తీ దవాఖానకు సంబంధించిన గదులను, వైద్యులు, సిబ్బంది, ప్రజలకు వైద్య సేవలు అందించే రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు సిబ్బంది హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. వైద్య సేవల కోసం అక్కడికి వచ్చిన పేషంట్లతో మాట్లాడి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను, మందుల లభ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైద్యులు సిబ్బందితో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భరోసానందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, బస్తీ దవాఖానాల నోడల్ అధికారి ఇప్తేకారు అహ్మద్, మెడికల్ అధికారి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సొసైటిలకు 20 లక్షల రుణ సౌకర్యం కల్పించాలి

## మండల, జిల్లా కేంద్రాల్లో చేపల మార్కెట్లను ఏర్పాటు చేయాలి

### మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పు పద్మ




**పాలకుర్తి, జూలై 19 (జనంసాక్షి).**రాష్ట్రంలో ఉన్న మత్స్య కార్మిక సంఘం మహిళ సొసైటిలకు రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రుణ సౌకర్యం కల్పించాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమైక్య జిల్లా చైర్మన్ కొప్పు పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పంపర మల్లేశం అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి కొప్పు పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 600 మత్స్య మహిళా సొసైటీలు ఉన్నాయని, ప్రతి ఒక్క సొసైటీకి 20 లక్షల రూపాయల రుణ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. చేపలు సమాజానికి పౌష్టికమైన ఆహారమని, ఆహారాన్ని సమాజానికి అందించడంలో మత్స్య మహిళలు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. మత్స్య మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో రోడ్లపైనే చేపల అమ్మకం జరుగుతుందని, రోడ్లపైన అమ్మడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రంలో అధునాతనమైన హోల్ సేల్, రిటైల్ చేపల మార్కెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేపలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి మత్స్యకారుడికి 5000 పెన్షన్ ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజనం, హాస్టల్ గురుకుల పాఠశాలలో పౌష్టిక ఆహారమైన చేపల వంటకాలను విద్యార్థులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మత్స్య మహిళలు చేపల అమ్మకం చేస్తుంటూ వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారని, వారి రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న మత్స్య మహిళల చైతన్యం కోసం జిల్లాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నామని, మొదటిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ గ్రామం పాలకుర్తిలో ఆగస్టు 12న జనగామ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు మత్స్యకార మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, సంఘం సీనియర్ నాయకులు నీరటి చంద్రయ్య, మత్స్య మహిళా సంఘాల నాయకురాలు ఊదరి మంజుల, పిట్టల స్వరూప, పిట్టల లక్ష్మి, నాగజ్యోతి, యాదలక్ష్మి, సంఘం ఉపాధ్యక్షులు చొప్పరి భిక్షపతి, సహాయ కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్, దండు కుమార్, అన్నెపు ప్రభాకర్, జోడు యకయ్య, దాసరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# దాట్లలో రుణమాఫీ సంబురాలు

## సీఎం రేవంతన్న, ఎమ్మెల్యే రాంచంద్రన్న చిత్రపటాలకు పాలాభిషేకాలు



**దంతాలపల్లి జూలై 19(జనం సాక్షి)** రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో 2లక్షల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా పిసిసి, డీసిసి మరియు ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపుమేరకు దాట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రచ్చబండ వద్ద రైతు బాంధవుడు, ముఖ్యమంత్రివర్యులు రేవంత్రెడ్డి కి మరియు ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దాట్ల రెవెన్యూ పరిధిలో లక్షలోపు రుణం గల 478మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రెండో, మూడో విడుతల్లో కూడా ఇంకా వందలమంది రైతులకు రుణమాఫీ జరుగబోతుందని తెలిపారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు పిఏసిఎస్ చైర్మన్ సొంపేట రాము, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి, దాట్ల మాజీఎంపిటిసి కొమ్మినేని సతీష్, దాట్ల గ్రామ మాజీఉదర్శరైతు కొమ్మినేని వెంకన్న, వార్డ్ మెంబర్ జహంగీర్, ఉపఅధ్యక్షుడు యం.వీరన్న, మర్రు శ్రీను, కోడి శ్రీను, కొమ్ము శ్రీను, పొడిశెట్టి వెంకటనారాయణ, సింగర వెంకన్న, గుజ్జ శ్రీధర్, ఉండ్రాతి సత్తయ్య, కంసాని సుధాకర్, కొమ్ము శ్రీను, కంసాని వెంకన్న, పంజా జనార్ధన్, రేసు మల్లయ్య, నాగిరెడ్డి రాంరెడ్డి, నాగిరెడ్డి ఉపేందర్, కొమ్మినేని దయాకర్, బోర చిన్న మల్లయ్య, గులగట్టు సత్తయ్య, తుమ్మ శ్రీరాములు, ఆవుల రమేష్, మద్దుల సోమయ్య, మద్దుల సత్తయ్య, మద్దుల జైపాల్, సంపేట అశోక్, తునికి నరేష్,తునికి సతీష్, రేసు వెంకన్న, అబ్బుల్, పంజా అనిల్, గుండగని యకన్న, బయ్య శ్రీరాములు, గుండాల గోపయ్య, కట్ల మల్లయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలకు కట్టుబడి ఉంటుంది

## కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి నీలాల సమ్మయ్య

**కాటారం జూలై 19 జనం సాక్షి** కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీల పథకాలకు కట్టుబడి ఉంటుందని కాటారం కాంగ్రెస్ పార్టీ మండలకోశాధికారి నీలాల సమ్మయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీలాల సమ్మయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు సంబంధించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కటి అమలుపరుస్తూ ప్రజల చెంతకు తీసుకువస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సరఫరా 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ ఇవ్వడంతోపాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించి అమలుపరిచిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులతో పాటు కాంగ్రెస్ పార్టీ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కేజిబివి పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జూలై19,జనంసాక్షి,,** కస్తూర్బా గాంధీ విద్యా లయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రిన్సిపాల్స్, ప్రత్యేకాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేకాధికారులంతా నిరంతరం కేజీబీవీలను తనిఖీలు చేయాలనీ, సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీలకు సంబంధించిన సమాచార నివేదికలను అందజేయాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, నాణ్యతను తెలుసుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వంటగదిని ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని, వంటకు నాణ్యమైన కూరగాయలను, వస్తువులను మాత్రమే వాడాలని సూచించారు. కిచెన్ గార్డెన్లను నిర్వహించాలని, ప్రతీ కేజీబీవీలో రక్షణ గోడ, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ లాంటి సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో అన్ని రకాల కమిటీలను ఏర్పాటు చేసి ఇందులో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యములో దోమలు వ్యాప్తి చెందకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కేజీబీవీ లో అనారోగ్యబారిన పడిన విద్యార్థులకు ప్రత్యేక గదిని ఏర్పాటుచేయాలని సూచించారు. ప్రతీ కేజీబీవీలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రవీందర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి సేవలు అభినందనీయం



**భైంసా జూలై 20 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సేవలు ఎంతో అభినందనీయమని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకులు కొనియాడారు, ఎన్నో ఏండ్లుగా ఆర్ఎంపీల సంక్షేమానికి వెంకట్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని జిల్లా నాయకులు కొనియాడారు,ఆర్ఎంపీల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రంలోని అన్ని సంఘాల అధ్యక్షులను సమన్వయపరిచి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని వెల్లడించారు, ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా నాయకులు వెంకట్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు మోహన్, సాగర్, రమేష్ యాదవ్, నవీన్ కుమార్, ప్రవీణ్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వీరాచారి, శంకర్, తదితరులు పాల్గొన్నారు,

## వనమహోత్సవంలో మొక్కను నాటిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### విద్యార్థుల సంఖ్య పెంచాలి



**కొడకండ్ల,జూలై,19 (జనం సాక్షి)** గవర్నమెంట్ స్కూల్ లోవిద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.శుక్రవారం కొడకండ్ల మండలం పాఖాల గ్రామాన్ని సందర్శించి మండల ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని, కొడకండ్ల లోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ లను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు విద్యార్థులతో మాట్లాడారు పౌష్టికాహారం కొరకు విద్యార్థులకు ఇచ్చే గుడ్లను, వేయింగ్ మిషన్ తో విద్యార్థుల ఎదుగుదలను, డైనింగ్ హాల్ ను సందర్శించారు. విద్యార్థిని, విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ చేతులు పరిశుభ్రంగా కడుక్కునేలా పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్యం మెరుగుపరచాలన్నారు.పాకాల పాఠశాలలో వన మహోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాము, నోడల్ అధికారి గ్రేస్ కెజియా రాణి, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తమ్మి, టీ.ఎస్.ఈ.డబ్ల్యూ. ఐ.డి.సి. డి.ఈ. కృష్ణకుమార్, ఏ.ఈ. రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్లకు మోసపోవద్దు



**నెరడిగొండ జులై19(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు అందుచేత ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మండల పోలీసు హెడ్ కానిస్టేబుల్ మంగల్ సింగ్ మోహన్ లు అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని వాగ్దారి గ్రామంలో ఆర్థిక సైబర్ నేరగాళ్లకు మోసపోకుడదని ఆ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు.దీన్ని మనము ఏక్సిప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళుతున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే,ఫోన్ పే,యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి ఏదైనా ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదని,ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా1930 కీ కాల్ చెయ్యండి లేదా %www.cybercrime.gov.in% లో పిర్యాదు చేయాలని తెలిపారు.

## రుణమాఫీ సంబరాలు

**బేల, జులై 19 ( జనం సాక్షి ) :**ఒకేసారి 31 వేల కోట్ల రుణమాఫీ చేయడం చరిత్ర లో మొదటిసారని, ఇది రేవంత్‌రెడ్డి సర్కార్‌కే సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు.బేల మండలకేంద్రంతో పాటు చప్రాల గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు ,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కంది శ్రీనివాస రెడ్డి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏకకాలంలోనే వేల కోట్ల రూపాయాలను రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఐదు గ్యారంటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫైజల్లా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, పాల్గొన్నారు.

## వరి నాటు క్షేత్ర ప్రదర్శన



**నెక్కొండ ,జూలై 19 ,(జనం సాక్షి )**మండలంలోని రెడ్లవాడ గ్రామంలో రైతు కప్పల బాల రాజు వ్యవసాయ క్షేత్రం లోయాంత్రీకరణ వరి నాటులి క్షేత్ర ప్రదర్శన రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ మాట్లాడుతూ 1య ంత్రంతో వరి నాటు కోసం కేవలం ఎకరాకు రూపాయలు ఐదువేలు ఖర్చు మాత్రమే జరుగును. 2.నారుమడి, నారు మోయుట ఖర్చులు ఆదాగును. 3.ఎకరాకు కేవలం 12 కిలోల విత్తనం మాత్రమే సరిపోతుంది. 4.కూలీల కొరత అధికమించవచ్చు. 20 రోజుల వయస్సున్న నారును నాటుట ద్వారా పిలకల సంఖ్య అధికంగా వచ్చును . 5. వరినాటు యంత్రం ద్వారా జరిగిన నాట్లు వేసిన పంటలో గాలి, వెలుతురు సాళ్లలో విశాలంగా ప్రవేశించి చీడపీడల ఉధృతి తగ్గి పంట దిగుబడులు పెంచవచ్చును. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ నాగరాజు ,రాజీవ్ లోచన్, గ్రామ రైతులు మాలోతు శివలాల్ ,మూడు శ్రీను, బండి రాజు,సభావత్ రంజిత్ ,లింగయ్య గట్టయ్య తదితరులు రైతులు పాల్గొన్నారు

## అంగన్వాడిలో పిల్లల్ని చేర్పించండి

### వారి భవిష్యత్తుకు పునాది వేయండి



**రామకృష్ణాపూర్, జులై 19 (జనంసాక్షి) :** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు ఇందిరానగర్ లో అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ, రెండున్నర ఏళ్లు దాటిన పిల్లలను అంగ న్వాడి పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు శుక్రవారం అంగన్వాడి టీచర్ సంతోషి రాణి, ఆయా లక్ష్మి, ఆర్పి మంగ, వార్డు ఆఫీసర్ రాకేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని, పిల్లలకు విద్యతోపాటు పౌష్టికాహారం అందజేయడం జరుగు తుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలకు పాలు, గుడ్లు, నూనె, పప్పు దినుసులు అందిం చనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.